నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, సోమవారం 14 ఏప్రిల్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

బీఆర్ఎస్ దండు కదలాలి

- వరంగల్‌లో రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం, నేతలు

మాట్లాడుతున్న చిట్టెం

మక్తల్, ఏప్రిల్ 13: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన బీఆర్ఎస్ 25ఏండ్లు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో ఓరుగల్లులో నిర్వ హించే రజతోత్సవ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి భారీసం ఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పిలు పునిచ్చారు. ఆదివారం మక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు అధ్యక్షతన మక్త ల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివా సంలో ఏర్పాటు చేసిన మక్తల్ నియోజకవర్గ కార్య కర్తల సన్నాహక సమావేశానికి ము ఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. గులాబీ అధిపతి సందే శాన్ని ప్రతిఒక్కరూ విని భవి ష్య త్‌లో నడుచుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని కా ర్యకర్తలకు సూచించారు. బీ ఆర్ఎస్‌ను నమ్ముకొని ఉన్న కార్యకర్తలను సైని కుల్లాగా తయారు చేసి రాబోయే రోజుల్లో పార్టీ విజ యానికి దోహదపడే విధం గా కార్యకర్తలను సిద్ధం చేస్తానన్నారు. రజ తోత్సవ సభకు గులాబీ దండు అధిక సంఖ్యలో తర లిరావడం తోపాటు ఒక్కో కార్యకర్త వెంట ఐదుగు రిని తీసుకురావాల్సిన బాధ్యత ఆయా మండలా లకు చెందిన కార్యకర్తలపై ఉందన్నారు. 63ల క్షల కార్యకర్తల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ నేడు ఉందంటే అది కేసీఆర్ స్థాపించిన భారత రాష్ట్ర స మితి అన్నారు. త్వరలోనే కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. 27న కేసీఆర్ తెలంగాణ, దేశ ప్రజలను ఉద్దేశించి అద్భుతమైన సందేశాన్ని ఇవ్వగలుగుతున్నారని సూచిం చారు. అనంతరం రజతోత్సవ సభకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మక్తల్, మాగనూర్, కృష్ణ, అమర చింత, ఆత్మకూర్ మండలాల అధ్య క్షులు హిపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, రమేశ్‌ముదిరాజ్, ఎల్లా రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు అర ఖిద్‌కు మార్, శివరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆశిరెడ్డి, పార్టీ నాయ కులు తదితరులు ఉన్నారు.


కోడేరులో బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం

సభను విజయవంతం చేయాలి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- కోడేరు కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీరం

కోడేరు, ఏప్రిల్ 13: వరంగల్‌లో ఈనెల 27న జరిగే బీఆ ర్ఎస్ రజతోత్సవ సభకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి విజ యవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ఇంట్లో ఆది వారం నిర్వహించిన రజతోత్సవ సన్నాహక సమా వేశానికి ఆయన ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెల ంగాణ ఆకాంక్షల మేరకు ఏర్ప డిన ఉద్యమ పార్టీ బీఆర్ ఎస్ ఆవిర్భవించి 25ఏండ్లు కావస్తున్న సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ అధ్య క్షన వరంగల్‌లో భా రీ సభను నిర్వ హిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. కోడేరులో గతంలో రోడ్డు మీద వరినాట్లు వేసి ప్రజలు నిర సన తెలిపారని.. అప్పట్లో ప్రజల అభీష్టం మేరకు ప్రధాన రోడ్డుపై సీసీరోడ్డు నిర్మించి సుందరీకరణ చేసి అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వ యంతో పనిచేస్తూ రానున్న స్థానిక సం స్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, బీఆ ర్ఎస్ మండలా ధ్యక్ష, కార్యదర్శులు రాజ శేఖర్‌గౌడ్, రాజ వర్ధన్‌రెడ్డి, నాయకులు శేఖర్ యాదవ్, ఆదిసోమనాథ్, బాలునాయక్, శర త్చంద్రారెడ్డి, శివారెడ్డి, సత్యనారా య ణ, అంజ నౌడ్, శ్రీశైలం వెంకటస్వామి, లాలు, రాజు, బాల్‌నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో జరిగిన సన్నాహక సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

గులాబీ దళం కదం తొక్కాలి

- బీఆర్ఎస్ పార్టీ సభను సక్సెస్ చేయాలి
- సాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్
- పార్టీ శ్రేణులకు అండగా ఉంటాం
- నియోజకవర్గ నేత హనుమంతు
- గద్వాలలో పార్టీ యువజన కార్యకర్తల సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న ఆంజనేయగౌడ్, చిత్రంలో హనుమంతు, నాయకులు

గద్వాల, ఏప్రిల్ 13: వరంగల్‌లో ఈనెల 27న జరిగే రజ తోత్సవ సభకు గద్వాల నుంచి గులాబీ దళం కదం తొక్కి రావాలని స్పోర్ట్స్ అథారటీ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్ పిలు పునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడంలో భాగంగా యువజన విభాగం నాయకుడు రామకృష్ణ అధ్య క్షన జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావే శానికి ముఖ్యఅ తిథిగా గద్వాల నియోజకవర్గ నాయ కులు బాసు హనుమంతు నాయుడుతో కలిసి హాజరై మాట్లా డారు. రాష్ట్రంలో నడిగడ్డకు ప్రత్యేక స్థానం ఉందని.. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. 27న జరిగే సభకు గద్వాల గడ్డ నుంచి తెలంగాణ అభిమా నులు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు భారీసం ఖ్యలో హాజరుకావాలని పిలుపుని చ్చారు. సభకు బయలుదేరే ముందు ఆయా వార్డులు, గ్రా మాల్లో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించి బస్సు ల్లో తరలిరావాలని సూచించారు. సభవిజయ వంతం చేయడంలో మిగతా అన్ని నియోజకవ ర్గాల కంటే గద్వాల నియోజకవర్గం ముందుండా లని కోరారు. కేసీఆర్ 2001లో పార్టీ స్థాపించిన ప్పటి నుంచి తెలంగాణ వచ్చేదాక ఎన్నో ఒడిదుడు కులు ఎదుర్కొని తెలంగాణ సాధిం చారని గుర్తు చేశారు. చంద్రబాబు సర్కారు తెలంగాణ ఏర్పా టుకు అడ్డుత గిలితే ఎదురించి పోరా డి గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. రైతుల కష్టాలు తెలుసుకొని వాటిని తీర్చిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తొలిముఖ్యమంత్రి కేసీ ఆర్ పదేండ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో 1.60ల క్షల ఉద్యోగాలు కల్పిం చారన్నారు. బీఆర్ఎస్ పాల నలో రాష్ట్రానికి 19వేల పరిశ్రమలు వచ్చాయన్నారు. ఐటీ రంగంలో అభివృద్ధి సాధిం చామన్నారు. బంగ్లా బస్సును కృష్ణానదిలో పారేయడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గద్వాల ప్రజలు కొత్త నాయక త్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ పానలలో జోగుళాంబ గద్వాల జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రజ తోత్సవ సభ అనంతరం పార్టీ అన్ని కమిటీలు ఏ ర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రతి కార్యకర్త పార్టీ కో సం పనిచేసి సభ విజ యవం తానికి కృషి చేయాలని కోరారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం నియోజకవర్గ నాయకుడు హనుమంతు నాయుడు మాట్లాడుతూ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న నాయకుడే నిజ మైన నేత అన్నారు. గద్వాల నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొ స్తా మని ఈ మూడేండ్లు కార్యకర్తలు సైనికుడిలా పార్టీ కోసం పని చేయాలని కోరారు. సభకు తరళి వెళ్ల డా నికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఎవరూ అధై ర్య పడొద్దని.. కార్యకర్తలకు అండగా ఉంటానని చె ప్పారు. భవిష్య త్తరాలకు అండగా బీఆర్ఎస్ ఉం టుందని.. బీఆర్ఎస్ అమ్ముడుపోయే పార్టీ కాదని నిఖార్సయిన కార్యకర్తలు కలిగిన పార్టీ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవిప్రకా శ్ గౌడ్, నాగర్‌దొడ్డి వెంకట్రా ములు, విష్ణువర్ధన్‌రెడ్డి, అంగడి బస్వరాజ్, కిశోర్, చక్రధర్‌రావు, రామకృష్ణ, కుర్వ పల్లయ్య, మల్లికార్జున, ముని, రాజు, శ్రీరా ములు, తిరుమల్, రామ, శ్రీను పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

'కొనుగోలు' జాడేదీ?

- పూర్తిస్థాయిలో ప్రారంభంకాని కేంద్రాలు
- కల్లాలకే పరిమితమవుతున్న ధాన్యం
- అకాల వర్షాలతో తడుస్తున్న వైనం
- ఆందోళ నలో రైతన్న

గద్వాల, ఏప్రిల్ 13 : రైతులు యాసంగిలో కాల్వలు, బోరు బావుల కింద వరిపంట సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికొచ్చి కల్లాల్లో ధాన్యం ఆరబెట్టిన కొనుగోలు చేసేవారు లేక రైతులు అవస్థలు పడుతున్నారు. యాసం గిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొను గోలు చేస్తామని అధికారులు చెబుతున్నా.. ఆ దిశగా అధికా రులు చర్యలు తీసు కోకపోడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కల్లాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు ధాన్యం కొనుగోలుకు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొను గోలు చేయాలని కోరుతున్నారు.

కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో..

కలెక్టర్, పౌరసర ఫరా శాఖ అధికారులు సమా శాలు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెబు తున్నా ఆ దిశగా చర్యలు తీసు కోవడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం గద్వాల, గట్టు, అయిజ తది తర ప్రాంతాల్లో వరిపంట చేతికొచ్చి పంటను కోసి కల్లా ల్లో ఆరబెట్టుకుం టున్నారు. ప్రభుత్వం ధాన్యం ఎప్పుడు కొను గోలు చేస్తుందని రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర సన్న రకానికి రూ.2320 మద్దతు ధర తోపాటు రూ.500 బోనస్ కలిపి క్వింటా రూ.2820 చెల్లిస్తుండడంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తున్నారు. అయితే కల్లాల్లో ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తుండ డంతో కల్లాల్లో ఉన్న ధాన్యం ఎక్కడ తడుస్తుందోనని ఆందో ళన చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అకాల వర్షానికి తమ ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందో ళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కల్లాల్లో రైతులు ఉంచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో 69 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

జిల్లాలో 69 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తా మని అధికారులు చెబుతున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 49, పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో 15, మెప్మా ఆధ్వర్యంలో 5 కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1ల క్ష75వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించా లని ప్రభుత్వం లక్ష్యం నిర్ణయించింది. అయితే శుక్రవారం ఒక్క గట్టు మండల కేంద్రంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో మాత్రమే కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.

అంతేతప్పా జిల్లాలో ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారం భి చలేదు. వెంటనే కొను గోలు కేంద్రాలు ప్రారం భించి ధా న్యం కొనాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

నాలుగు రోజులుగా ఆరబెట్టుకుంటున్నా

నాది చెను గోనిపల్లి. 3ఎకరాల్లో వరి పంటసాగు చేశా. పంట చేతికొచ్చింది. నాలుగు రోజులుగా వడ్లను ఆర బెట్టు కుం టున్నా. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు. ఇబ్బంది పడుతున్నాం. ధాన్యం కొను గోలు చేయక పోవడంతో గురువారం రాత్రి కురి సిన అకాల వర్షా నికి ధాన్యం తడిసి పోయింది. దీనికి ఎవరు బాధ్యత వహి స్తారు. పాలిచ్చే ఆవుని వదిలి, దున్న పోతుని తెచ్చుకున్న చందంగా మా పరిస్థితి ఉంది. వెంటనే ప్రభుత్వం కొను గోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనాలి.

- చాంద్‌పాషా, రైతు, చెనుగోనిపల్లి

ప్రాధాన్యం ఏది?

- వనపర్తి జిల్లాలో కేంద్రాల వద్ద కానరాని ఏర్పాట్లు
- నిల్వ చేసేందుకు గన్నీ బ్యాగులు, గోడౌన్ల కొరత
- ఇతర జిల్లాలకు తరలింపుపై రాని అనుమతులు
- జిల్లాలో 3.40లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

మదనాపురం మండలం కొత్తపల్లిలో కొనుగోలు కేంద్రంలోని ధాన్యం

వనపర్తి, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): వరి కోత ల ప్రారంభమైనా.. ధాన్యం కొనుగోలుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. యాసంగిలో రైతు లు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొంటామని ఎమ్మెల్యేలు ప్రగల్భాలు పలికి కేంద్రా లను ఆర్భాటంగా ప్రారంభించి వెళ్తున్నారే తప్పా.. కేంద్రాల వద్ద కావాల్సిన ఏర్పాట్ల గుర్తించి పట్టిం చు కున్నా పాపాన పోలేదు. గన్నీ బ్యాగుల కొరత, తూకాలు వేసేందుకు కనీసం కాంటాలను ఏర్పాటు చేయడంలేదని రైతులు వాపోతున్నారు. కొత్తపల్లిలో 25 రోజుల కిందట వరికోతలు మొదల య్యాయి. ఈ సెంటరులో ప్రస్తుతం 30లా ఖీ వరి ధాన్యం తూకాలకు సిద్ధంగా ఉన్నది. అయితే, ప్రారంభోత్స వం రోజు కనిపించిన నిర్వాహకులు మళ్లీ ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఎమ్మెల్యే వెళ్లి పోయిన వెంటనే కాంటాను కూడా తీసుకెళ్లారు. గ్రామంలో కల్లాలు లేక కొత్తపల్లి నుంచి దుప్పల్లి వరకు రోడ్డుపై దాదాపు కిలో మీటరు పొడ వూ ధాన్యం రాసులు పోసుకుని కొను గోలు చేసే పరిస్థితి లేక రైతులు అవ స్థలు పడుతున్నారు. సెంటర్ నిర్వాహకులను అడి గితే సంచులు రాలేదని చెబుతున్నారని రైతులు ఆవే దన చెందుతున్నారు. ఇది జిల్లాలోని వరి కొనుగోలు సెంటర్ల పనితీరుకు దర్పణం పడుతుంది.

ఊపందుకున్న కోతలు

యాసంగి సీజన్‌లో వరి కోతలు ప్రారంభమయ్యా యి. ఉగాది పర్వదినం అనంతరం జిల్లాలోని కొత్త కోట, మదనాపురం, అమరచింత, ఆత్మకూరు, పె బ్బేరు, ఘణపురం, గోపాల్‌పేట మండలాల్లో వరి కోతలు షురూ అయ్యాయి. మిగిలిన మండలాల్లో నూ అక్కడక్కడా మొదలవుతున్నాయి. ఇక వా రం రోజుల్లో జిల్లాలోని 15 మండలాలవా ఠా వరి కోత ల జోరు ఊపందుకోబోతుంది. ఈ మేరకు జిల్లాలో వరి కోతలు మొద లైనప్పటికీ ప్రభుత్వం లక్ష్యానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో విఫలమవుతున్నది.

వనపర్తిలో అత్యధిక వరి శిస్తు

ఉమ్మడి జిల్లాల పరంగా చూస్తే.. వనపర్తి జిల్లాలో అత్య ధిక వరి శిస్తు ఉంది. వానకాలం కంటే యాసం గిలో వరిసాగు పెరి గింది. ల క్ష75వేల ఎకరాల్లో యాసంగి వరి శిస్తు జరి గింది. జూరాల, భీమా ప్రాజె క్టుల కాల్వ నీళ్ల వసతి ఉన్నం దూ వరి సాగును రైతులు ఎక్కువగా చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో వరి ఎక్కువగా పండించే జిల్లాల సరసన వనపర్తి కూడా ఉంది. ఈ క్రమంలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అన్నట్లు ఉంది. దీనిపై జిల్లా అధికార యంత్రాంగం మిల్లర్లు, సెంటర్ల నిర్వాహకులతో సమీక్షలు నిర్వ హిస్తున్నా ఆశించిన మేరలో పనులు ముందుకుసాగడం లేదు.

3.40 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం

జిల్లాలో సాగైన యాసంగి వరి పంటల నుంచి 3.40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ నిర్ణయించిం ది. అయితే, 10 ఏప్రిల్ నాటికి సగం సెంటర్లను తెర వాలన్న లక్ష్యం నిర్దేశిం చకున్నప్పటికీ ఆచరణలో జరగలేదు. ఇప్పటి వరకు జిల్లాలో 100 సెంటర్లు కూడా తెర చకో లేదంటే.. కొనుగోళ్ల పని తీరు ఎలా ఉందో తెలుస్తుంది. కొన్ని సెంటర్లు మాత్రమే మొ క్కుబడిగా తెరు చకోగా, అక్కడ గన్నీ బ్యాగులు, తూ కాలకు అవసరమైన ఏర్పాట్లు లేకుం డానే ప్రారంభో త్సవంతో మమ అనిపిస్తున్నారు. అయితే, యాసం గిలో పండిన పంటలో మళ్లీ రైతులు వారి అవసరాల కోసం పంటను మిగుల్చుకోవడం.. ఇతర అవస రాల వాళ్లు తీసుకోగా, ప్రభుత్వానికి 2.50లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ చేయాల్సి వస్తుందన్న అం చనాలో జిల్లా ఫౌర సరఫరాల శాఖ ఉంది.

గోడౌన్లు లేవు

కొనుగోలు చేసిన వరి ధాన్యం నిల్వ చేసేం దుకు కూడా గోడౌన్ల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటి వరకు 15వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ చేసే మూడు గోడౌన్లను మాత్రమే గుర్తిం చారు. చిట్యాల, వెల్టూరు, అన్నారం గోడౌన్లలో ఒక్కదానిలో 5వేల మెట్రిక్ టన్నుల వరకు నిల్వ చేసేం దుకు వీలుంది. ఈ మూడు గోడౌన్లు తూకాలు కరెక్ట్‌గా జరిగితే ఒక్క రో జుకు కూడా సరిపో యేలా లేవు. 25 రోజులకు పైబడి జిల్లాలో వరి కోతలు జరు గుతున్నాయి. లక్ష లాది బస్తాల ధాన్యం కేంద్రాల్లో సిద్ధంగా ఉంది. మదనాపురం మండలం అజ్జకొల్లులో దాదాపు లక్ష బస్తాల ధాన్యం సిద్ధంగా ఉంటే కేవలం 6వేల బస్తాలు మాత్రమే కొను గోలు చేశారు. ఇంత భారీ స్థాయిలో ధాన్యం ఎక్కడ నిల్వ చేయాలో కూడా గందర గోళం నెలకొన్నది. జిల్లాలో యాసం గిలో పండిన ధాన్యానికి సరపడా నిల్వ చేసేం దుకు గోడౌన్లు లేని సమస్య అధికార యంత్రాంగానికి తల నొప్పిగా మారింది.

గ్యారెంటీ ఇవ్వని మిల్లర్లు

జిల్లాలో దాదాపు 200 వరకు రైస్ మిల్లులు ఉంటే, యాసంగిలో కొను గోళ్లు అర్హత మాత్రం ప్రస్తుతం 15 మిల్లులకే ఉన్నట్లు అధికారులు చెబుతుతు న్నారు. అంతకుముందు సీజన్ల వారీగా తీసుకున్న ధాన్యం లెక్కల మేరకు ఈ సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం కేటాయిం పులను చేస్తున్నారు. ఈ లెక్కన ఇప్పటివరకు కేవలం కొద్ది మిల్లులకు మాత్రమే ధాన్యం కేటా యిచే పరిస్థితులున్నాయి. అయితే, ఈ మిల్లర్లు కూడా ఇప్పటి వరకు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వడం లేదు. ముందు నుంచి చెబుతున్నా ఇప్పటి వరకు దీనిపై మిల్లర్లు కదలడం లేదు. కేవలం పది శాతం బ్యాంకు గ్యారెంటీ ఇవ్వ డానికి కూడా మిల్లర్లు వెనకా.. ముందు అవుతున్నారు. జిల్లాలో సీఎంఆర్ ధాన్యాన్ని అధిక మిల్లుల యజమానులు కొల్లగొ ట్టారు. సీఎంఆర్‌ను ఎగ్గొట్టి మూడు, నాలుగు మిల్లు లను ఏర్పాటు చేసుకుని కోట్లాది రూపా యల ప్రభు త్వ సొమ్మును అధికారులతో కుమ్మక్కయి స్వాహా చేశారు. గడచిన మూడేళ్లుగా ఈ తతంగం నడుస్తూనే ఉంది. ఇలా ప్రతిసీజ నలోను మిల్లర్ల అవినీతి చర్య లతో కొను గోళ్ల ప్రక్రియ ఉల్టాపల్టా అవుతున్నది. ఈ సీజన్‌కు సంబం ధించి మిల్లర్లు బ్యాంకు గ్యారెం టీలు ఎప్పుడు ఇస్తాన్నది ప్రశ్నార్థకంగా ఉంది.

జిల్లాలకు తరలింపుపై రాని అనుమతులు

జిల్లాలో గోడౌన్ల కొరత, రైస్‌మిల్లర్ల బ్యాంక్ గ్యారెం టీలు సక్రమంగా లేని పరిస్థితిలో ఇక్కడి వరి ధాన్యం ఇతర జిల్లాలకు తరలిం చాలని ఫౌరసరఫరాల శాఖ ప్రతిపాదనలు చేసింది. ఇందుకు 1.60 లక్షల మెట్రిక్ టన్నుల యాసంగి ధాన్యాన్ని ఇతర జిల్లా లకు తరలించాల్సి వస్తుందని, ఇందుకు ఏఏ జిల్లా లకు పంపాలో తెలపాలని ఫౌర సరఫరాల శాఖ కమి షనర్‌కు ప్రతిపాదన పంపారు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ఈ పరిస్థితిలో వరి కో తలు పెరగడం.. తూకాలు వేయాలని రైతుల నుంచి డిమాండ్ వస్తున్న క్రమంలో ధాన్యం ఎక్కడికి తర లిం చాలో గందరగోళం ఉంది. ముందస్తు ప్రణా ళి అమలులో అధికార యంత్రాంగం ఏమాత్రం తాత్సార్యం చేసిన రైతాంగం తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉన్నది.

ఎన్ని రోజులు ఆగాలి

నాలుగెకరాల్లో యాసం గి వరి కోత చేశా. 25 రోజుల కిందట సెంట రుకు వచ్చిన. ఎండకు వడ్లు ఒట్టిగా అయినవి. మేం ముగ్గురం అన్న దమ్ములం. మా వడ్లే ఒక లారీ అవుతాయి. తూకం చేస్తారని ఎదురుచూస్తున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒకచోట వందల లారీల వడ్లు బొడ్డెలు పోసీనా తూకాలు ఎందుకు చేయడం లేదో అ ర్థమైతలేదు. మా బాధలు ఎవరికి చెప్పు కోవాలే.. రాత్రి..పగలు కష్టం చేసి అమ్ముకు నేందుకు ఇంత ఇబ్బంది పడాల్సి వస్తుంది. సర్కార్ కొనకపోతే రైతులు ఆగమైతరు.

- రాయుడు, కొత్తపల్లి, మదనాపురం మండలం

అన్ని ఏర్పాట్లు చేస్తాం

యాసంగి కొను గోళ్లు అన్ని ఏర్పాట్లు చేస్తాం. బ్యాంక్ గ్యారెంటీ ఇ చ్చిన మిల్లర్లకు మాత్ర మే సీఎంఆర్ కేటా యి స్తాం. జిల్లాకు సరిపడా ధాన్యం నిల్వ చేసేం దు కు ఇప్పటి వరకు మూడు గోడౌన్లు గుర్తించాం. ఇంకాను గుర్తించే పనిలో ఉన్నాం. ఇప్పటి వరకు సెంటర్ల నిర్వాహకులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ నిర్వా హకులతో కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వ హిచాం. త్వరలోనే ఫౌరసరఫ రాల శాఖ కమిషనరేట్ నుంచి కూడా ఇతర జిల్లాలకు ధాన్యం తర లిచే అనుమతులు కూడా వస్తాయి. రైతులకు ఎలాంటి సమస్యను రానివ్వకుండా ధాన్యం కొను గోళ్లుజరిపిస్తాం.

- వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్, వనపర్తి

వెళ్లొస్తామయ్యా.. లింగమయ్యా

- ముగిసిన సలేశ్వరం జాతర

లింగమయ్య దర్శనానికి వెళ్తున్న భక్తులు

అచ్చంపేట, ఏప్రిల్ 13 : లింగమయ్యా.. వెళ్లొ స్తా మయ్యా అంటూ భక్తుల నామస్మరణతో నల్లమల మార్మోగింది. ఏడాది కోసారి జరిగే సలేశ్వరం లింగ మయ్య జాతర ఉత్సవాలు మూడు రోజులపాటు కొన సాగగా, ఆదివారంతో ముగిసింది. అమర్‌నాథ్ యాత్రను తలపించేలా సాగిన సాహస యాత్రకు లక్షల సంఖ్యలో భక్తులు తర లి చ్చారు. పైనుంచి జాలువారే జలపాతంలో స్నానాలు ఆచరించి మొక్కలు చెల్లిం చకు న్నారు. స్వచ్ఛంద సంస్థలు అన్న దాన శిబిరాలు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఉప శమనం కలిగిం చాయి. ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసు కో కుండా పోలీస్‌శాఖ, అటవీశాఖ అధికారులు, వలం టీర్లు సేవలు అందిం చారు.

రుక్కంపల్లిలో దాహం దాహం

- ఖాళీ బిందెలతో గ్రామస్తుల రాస్తారోకో
- మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేత

ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు, కాంగ్రెస్ నేత

నవా బ్‌పేట, ఏప్రిల్ 13: అధికారంలో ఉన్న నా సొంత ఊరులోనే తాగునీటి గోస తీరడం లేదు.. ఇక వేరే గ్రామాల సంగతి దేవుడెరుగు.. అధికారులు స్పందిం చు, ప్రజాప్రతిని ధులు పట్టిం చకోరు అంటూ కాంగ్రెస్ పార్టీ నవా బ్ పేట మండలాధ్యక్షుడు నీరటి రాంచంద్రయ్య తన సొంత గ్రామం రు క్కంప ల్లిలో ఆదివా రం గ్రామస్తులతో కలిసి ధ ర్నా చేపట్టడం చర్చనీ యాంశంగా మారింది. రుక్కంపల్లిలో రెండు మూడు నెలల నుంచి తరచూ తాగునీటి ఎద్ద డి నెలకొంటున్నది. క రెంటు కోతలు, నీటి స ర ఫాలో అంతరాయాల కారణంగా గ్రామాన్ని గతకొంత కాలం నుంచి తాగునీటి ఎద్దడి వేధి స్తోంది. ఈ విషయమై గంతలోనే 'నమస్తే తెలం గాణ' దినపత్రికలో రుక్కంపల్లిలో నీటి ఎద్దడి శీర్షికన కథ